
'గ్రామాల్లో సంపద పెరగాలి.
పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 16+20 వెల: ₹ 5.00
సంపుటి: 11
సంచిక: 162

శనివారం 1-9-2018

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




నాన్న స్టార్‌డమ్ ముందు నేనెప్పటికీ కిడ్‌నే!

- ఫ్యామిలీలో



**రజత కాంతలు..**

ఆసియా క్రీడల మహిళల హాకీలో భారత జట్టుకు రజతం

- స్పోర్ట్స్‌లో

## న్యూస్‌రీల్

### పక్కా ఆధారాలున్నాయి



ఈ ఏడాది జూన్, గతవారం అరెస్టైన మావో సానుభూతిపరులు, పౌర హక్కుల నేతలతో మావోయిస్టులకున్న సంబంధాలపై తమ వద్ద తిరుగులేని సాక్ష్యాలు ఉన్నాయని మహారాష్ట్ర పోలీసులు వెల్లడించారు.

- వివరాలు 5లో

### జనగణనలో ఓబీసీ డేటా



2021లో దేశంలో చేపట్టే జన గణనలో భాగంగా స్వాతంత్య్రం తర్వాత తొలిసారి ఇతర వెనుక బడిన వర్గాల(ఓబీసీ) జనాభా లెక్కలను సేకరించాలని కేంద్రం నిర్ణయించింది.

- వివరాలు 5లో

### బిత్తరపోతున్న బత్తాయి రైతన్న



- కరువు, తెగుళ్ల కాటుతో భారీగా పడిపోయిన దిగుబడులు
- ఎగుమతుల్లేక నానాటికీ పతనమవుతున్న ధరలు
- బహిరంగ మార్కెట్‌లో టన్ను ధర రూ.14 వేలలోపే...
- పెట్టుబడులు కూడా చేతికి రాని దుస్థితి

4 లో


NECC Vencobb CHICKEN
ప్రతిపాదించిన నేటి గుడ్డు & చికెన్ విజయవాడ జోన్ ధరలు
గుడ్డ రిటైల్ ధర ₹ 44 డజన్
ఫారం దగ్గర లైవ్ బర్డ్ 81 కిలో
రిటైల్ లైవ్ బర్డ్ 103 కిలో
డ్రస్డ్ స్కిన్‌తో 149 కిలో
స్కిన్‌లెస్ 170 కిలో
వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయబడినది


## భూసేకరణ జీవో చెల్లదు



- రాష్ట్రంలో సరైన పద్ధతిలో జరగని ల్యాండ్ పూలింగ్
- నిబంధనలేవీ పాటించని ప్రభుత్వం
- ప్రభుత్వాలు ఉండేది ప్రజల్ని బిచ్చగాళ్లను చేసేందుకు కాదు
- పేద, మధ్య తరగతి రైతుల నుంచి బలవంతపు భూసేకరణ
- పెట్రో వర్సిటీకి 500 ఎకరాలు ఎక్కువగా తీసుకునే కుట్ర
- రైతులంతా ఏకమై పోరాడితే న్యాయసహాయం చేస్తా
- సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ గోపాలగౌడ

4 లో

## హోదా కోసం మరో నిరుద్యోగి బలి



ఆత్మహత్యకు పాల్పడిన త్రినాథ్

- సెల్‌టవర్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య
- విశాఖ జిల్లా కాగిత టోల్‌గేట్ వద్ద ఘటన
- చంద్రబాబు హోదా తీసుకురావడంలో శ్రద్ధ ఎందుకు చూపడం లేదని సూసైడ్ నోట్‌లో నిలదీత
- డిగ్రీ చదివినా ఉద్యోగం లేక అక్కాబావల వద్ద ఉంటున్న త్రినాథ్

### పోరాడాలే గానీ ప్రాణాలు తీసుకోవద్దు

- త్రినాథ్ ఆత్మహత్యపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ తీవ్ర విచారం

2 లో

# బూతులు తిట్టి.. లాఠీలతో కొట్టి

## నంద్యాల ముస్లిం యువకులపై పోలీసుల రాక్షసత్వం

- ముఖ్యమంత్రి సభలో శాంతియుతంగా నిరసన తెలిపినందుకు చిత్రహింసలు
- బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన బాధితులు, వైఎస్సార్‌సీపీ నేత హబీబుల్లా
- మా సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలనే ప్లకార్డులు ప్రదర్శించాం
- హామీలను అమలు చేయాలని అడిగితే దేశద్రోహులని ముద్ర వేస్తారా?
- మా చొక్కాలు విప్పదీసి.. లాకప్‌లో నిర్బంధించి లాఠీలతో చావబాదారు
- వైఎస్సార్‌సీపీ వెనకుండి నిరసన చేయించిందని ఒప్పుకోవాలంటూ బెదిరించారు
- ముస్లింల మనోభావాలు దెబ్బతినేలా దుర్భాషలాడారు
- ఆవేదన చెప్పుకుని మీడియా ఎదుట కన్నీటి పర్యంతమైన ముస్లిం యువకులు



శుక్రవారం పోలీస్ రిమాండ్ నుంచి బయటకు వచ్చిన ముస్లిం యువకులతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న నంద్యాల వైఎస్సార్‌సీపీ నేత శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి

**సాక్షి, గుంటూరు:** ముస్లిం అభ్యర్థికి మంత్రి పదవి, ఉర్దూ అకాడమీ ఏర్పాటు, ముస్లింల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ, మదర్సా విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం, స్కాలర్‌షిప్‌లు.. ఇవీ 2014 ఎన్నికల ప్రచార సభల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఊరూరా తిరుగుతూ ఇచ్చిన హామీలు. ఆయన ఎన్నికల్లో గెలిచి, ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి దాదాపు నాలుగున్నరేళ్లు పూర్తయ్యాయి. హామీలు మాత్రం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేయండి అని విజ్ఞప్తి చేసిన ముస్లిం యువకులకు టీడీపీ ప్రభుత్వం దృష్టిలో దేశద్రోహులయ్యారు. గత నెల 28న గుంటూరులో 'నారా హమారా.. టీడీపీ హమారా' సభలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ శాంతి యుతంగా నిరసన తెలిపిన ముస్లిం యువకులను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని, దాదాపు 30 గంటలపాటు నిర్బంధించి, చిత్రహింసలకు గురిచేసి, తర్వాత అరెస్టును చూపిన సంగతి

మిగతా 2వ పేజీలో ▶

### ముస్లిం దుష్మన్ చంద్రబాబు

- ఆగ్రహం వ్యక్తం చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు
- ముస్లింలు, ఎస్సీలు, బీసీలను బాబు బానిసలుగా భావిస్తున్నారు
- ప్రశ్నిస్తే దొంగ కేసులు పెట్టి మానసిక క్షోభకు గురిచేస్తున్నారు
- చంద్రబాబు పతనంతోనే రాష్ట్రానికి, ముస్లింలకు మేలు

జైలు నుంచి విడుదలైన నంద్యాల మైనార్టీ యువకులకు వైఎస్సార్‌సీపీ నేతల సంఘీభావం

2 లో

## కుమారస్వామితో చంద్రబాబు భేటీ



- బెజవాడలో ఓ హోటల్‌లో సమావేశం
- ప్రాంతీయ పార్టీలన్నీ కలిసి పనిచేస్తే కేంద్రాన్ని ఎదుర్కోగలమన్న చంద్రబాబు
- కేంద్రంలో ప్రత్యామ్నాయం రావాలని వ్యాఖ్య

4 లో

శుక్రవారం విజయవాడలో కర్ణాటక సీఎం కుమారస్వామిని సత్కరిస్తున్న సీఎం చంద్రబాబు

## కూలీల కష్టం నీటి పాలు!



### 'ఉపాధి' లో రూ. 9,862 కోట్లు దుర్వినియోగం

- నిబంధనలకు విరుద్ధంగా నీరు– చెట్టుకు మళ్లింపు
- పొక్లెయిన్లతో మట్టి తవ్వి కూలీలు పనులు చేసినట్లు బిల్లులు
- చెరువుల్లో మట్టిని విక్రయించి కోట్ల రూపాయలు గడించారు
- ఉపాధి హామీ పథకం నిబంధనలకు టీడీపీ సర్కారు తూట్లు
- ఇష్టానుసారంగా మార్చేసి జీవోలిస్తోందని కేంద్రం ఆగ్రహం
- వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ

**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం అమలులో చోటుచేసుకున్న అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం వివరణ కోరింది. రాష్ట్రానికిచ్చిన ఉపాధి నిధులను ఇతర పథకాలకు మళ్లించారని, గత మూడేళ్లలో రూ.9,862 కోట్లు దుర్వినియోగం చేశారని తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాలని పేర్కొంటూ ఉపాధి హామీ అమలును పర్యవేక్షించే కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ వారం క్రితం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ (నంబర్ హెచ్– 11012– 21–2018) రాశారు.

**నాలుగున్నరేళ్లలో రూ.20,634 కోట్లు**

చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుంచి గత నాలుగున్నర ఏళ్లలో ఉపాధి పథకం అమలుకు కేంద్రం రూ. 20,634 కోట్లు ఇచ్చింది. ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి

మిగతా 4వ పేజీలో ▶


